

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష దరఖాస్తు పొడిగింపు : ప్రిన్సిపాల్ ఉషారాణి

**మొయినాబాద్, మార్చి 18, ప్రభాతవార్త :** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2023 మరియు 2024 వ సంవత్సరానికి 5వ తరగతి కోసం దరఖాస్తు ఆహ్వాన తేదిని పోడిగింపు చేసింది, మార్చి 20వ తేది వరకు గురుకులాల కార్యాదర్శి రోనాల్డ్ రోస్ పోడిగించినట్లు తెలిపారు, మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట ఎత్బారపల్లి గ్రామంలోని బంట్వారం పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న బాల,బాలికలు ధరఖాస్తుచేసుకోవచ్చాని తెలిపారు, చాల మంది విద్యార్థులు వివిద సమస్యల ద్వార ధరఖాస్తు చేసుకోకుండా ఉంటారని భావించి మరోక అవకాశం గురుకులాల కార్యాదర్శి రోనాల్డ్ రోస్ బావించి మరోక అవకాశం కల్పించారని తెలిపారు. ఈ నెల 16వ తేది వరకు అవకాశం ఇచ్చారని అదేవిధంగా మరియొక్క అవకాశం మార్చి 20 తేది వరకు ఇస్తున్నట్లు తెలిపారు, ఇంకా దరఖాస్తు చేసుకోని విద్యార్థులు, ఆన్‌లైన్‌ల్లో 100 రూపాయల రుసులు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉషారాణి ఓ ప్రకటనలో తెలిపారు, ఒక ఫోన్ నెంబర్‌తో ఒకే దరఖాస్తు చేసుకోవాలన్నారు, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆంగ్ల విద్యతోపాటు మంచి భోజన వసతులు ఉంటాయని వెల్లడించారు.



చెక్డ్యాం పక్క నుండి గండి కొట్టిన అక్రమార్కులు

# బరితెగించిన ఇసుకాసురులు

**- కాగ్నా చెక్ డ్యాంకు గండి .! - అక్రమ ఇసుక రవాణాకు మార్గం .!**
**- చోద్యం చూస్తున్న సంబంధిత శాఖల అధికారులు**

**తాండూరు, మార్చి 18, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో ఇసుక అక్రమార్కులు బరితెగింపుకు దిగారు. అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోయింది. తాండూరు ప్రజల తాగునీటి కష్టాలను తీరుస్తున్న కాగ్నా నది వారదిగా నిర్మించిన చెక్ డ్యాంకు గండి కొట్టారు. అక్రమ ఇసుక రవాణాకు మార్గం చేసుకున్నారు. తాండూలో మూడుపువ్వులు ఆరు కాయలు అన్నచందంగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అయితే, అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు ఏకంగా కాగ్నా చెక్ డ్యాంకు గండి కొట్టడంపై ప్రజలు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. తాండూరు ప్రాంత ప్రజలకు తాగునీటిని పుష్కలంగా అందించే కాగ్నా నీరు కర్ణాటక ప్రాంతానికి తరలివెళ్తాయి. కాగ్నా నదిలో నీరు నిల్వ ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తరువాత కాగ్నా నది వారధిగా చెక్ డ్యాం నిర్మించారు. కాగ్నానది చెక్‌డ్యాంకు ఓ వైపు నుండి గత కొన్నేళ్లుగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుంది. ప్రభుత్వ పనుల పేరిట పక్కదారి పట్టిస్తున్న విషయం తెలిసిందే. అయితే, చెక్ డ్యాం వల్ల ఇసుక తరలింపుకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇసుకాసురులు బరితెగించి చెక్‌డ్యాంకు గండి కొట్టారు. చెక్‌డ్యాం పక్క నుండి కాల్వలా తవ్వి ఇసుక నీరు పారేలా చేసుకున్నారు. అక్రమార్కులు తమ వ్యాపారం కోసం చెక్‌డ్యాం పక్క నుండి గండి కొట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, సంబంధిత శాఖల అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారించడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, బరితెగించిన అక్రమార్కులకు కళ్లెం వేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. కాగ్నా చెక్‌డ్యాం కు ఏర్పడిన గండిని పూడ్చి నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# రెండు రోజులుగా వడగండ్ల వానలు

**- నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలు - గ్రామాలకు విద్యుత్ నిలిపివేత**
**-ఇండ్లపై విరిగిన రేకులు -రైతులకు తీవ్ర నష్టం**



రాంపూర్ గ్రామంలో గాలీ వానతో పూర్తిగా విరిగిపడ్డ విద్యుత్తు స్తంభాలు

**కోట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త :**
గత రెండు రోజుల నుంచి ఏడాతేరపి లేకుండా గాలీ వాన వడగండ్లతో వర్షాలు పడటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు మోత్కుపల్లి, బార్వాద్, కరీంపూర్, రాంపూర్, జిన్నారం, తదితర గ్రామాలల్లో శుక్రవారం నాడు రాత్రి గాలీ వాన రావడంతో అక్కడక్కడ చెట్లు, విద్యుత్తు స్తంబాలు నెలకోరాగాయి. దీంతో చుట్టు పక్కల గ్రామాలల్లో విద్యుత్తు నిలిపివేశారు. దీంతో గ్రామాలల్లో ఉడకపోతతే తీవ్ర ఇబ్బందులు పడ్డారు. బార్వాద్ విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న మోత్కుపల్లి, నాగసాన్‌పల్లి, బార్వాద్, కరీంపూర్, బీరోల్ గ్రామాలల్లో విద్యుత్తు స్తంబాలు పూర్తిగా ఇరిగిపోయి నెలకోరిగాయి. ఏవరికి ఏలాంటి ప్రమాధం జరగలేదని విద్యుత్తు అధికారులు తెలిపారు. కోన్ని చోట్లు, ఇండ్లపై ఉన్న పై రేకులు పూర్తిగా ద్వంసం అయ్యాయని దీంతో నష్టం వాటిల్లిందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కోన్ని చోట్ల గాలీ వానతో రాంపూర్ గ్రామంలో రాత్రి కుర్షిన వర్షానికి గ్రామంలో విద్యుత్తు స్తంబాలు పూర్తిగా ఇరిగిపోయాయి. విద్యుత్తు నిలిపి వేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. మోత్కుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గాలీ వానకు వేప చేట్టు పూర్తిగా విరిగిపోయింది. దీంతో ఎలాంటి ప్రమాదం జరగలేదని గ్రామస్థులు పేర్కోన్నారు. ఈదురు గాలీతో వడగండ్ల వానతో మోత్కుపల్లి గ్రామానికి చెందిన రైతు భీమయ్య నాలుగు ఎకరాల మామిడితోటలో మామిడి చెట్లుకు మామిడి పిందెలు పూర్తిగా రాలి పోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. కాయాలు చేతికి వస్తాయనుకుంటే వర్నుడు ఇలా చేస్తాడని అనుకోలేదని అయన వాపోయాడు.గ్రామాలల్లోని రోడ్లు, పంట పోలాలు పూర్తిగా దెబ్బతినాయి. ప్రధానంగా రైతులు సాగుచేసిన టమాటా,వంకాయ,బీర, చిక్కుడు, కాకర, మామిడి, బోప్పాయి, పంటలు పూర్తిగా పాడయ్యాయి. మామిడి తోటల్లో పిందెలతో పాటు ఆకులు సైతం రాలిపోవడంతో చెట్లన్నీ మెడుబారినట్లు కనిపిస్తున్నాయి. శనివారం నాడు ఉదయాన్నే పోలాలలకు వెళ్లిన రైతులు బోరున విలపించారు. కూరగాయా పంటల మొదళ్లు మాత్రవే కనిపిస్తున్నాయి.ఉల్లి,పసుపు, పంటలకు సైతం నష్టం కలిగిందని రైతులు తీవ్రంగా అవేదన వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వలని రైతన్నలు ప్రభుత్వని వేడుకోంటున్నారు.

**ప్రభుత్వం రైతులను అదుకోవాలి:**
**రైతు ఎల్, క్రిష్ణరెడ్డి (మోత్కుపల్లి)**
వడగళ్ల వాన సృష్టించిన బీభత్సానికి పంటలు టామాట, బీర, బోప్పాయి.పంటలు పూర్తిగా నెలకోరిగాయి. ఇప్పటికే రెండు సంవత్సరాలుగా పంటలు చేతికందలేదు,రాత్రి కురిసిన రాళ్ల గాలీ వానతో రైతులకు కోలుకోలేని దెబ్బ తగిలింది. ప్రభుత్వం నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇచ్చి అదుకోవాలి

**పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి**
**: రైతు భీమయ్య (మోత్కుపల్లి )**
రాష్ట్ర ప్రభుత్వం వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సైతం అదుకోని నష్టపరిహారం ఇవ్వలి, నాకు ఉన్న నాలుగు ఎకరాలల్లో మామిడి చెట్లుకు మామిడి పిందెలు, కాయాలు పూర్తిగా రాలిపోయ్యాయి. దీంతో పూర్తి నష్టం వాటిల్లింది, రైతులను వెంటనే ప్రభుత్వం నష్ట పరిహారం అందిస్తే మంచిదని ఆవేదన వ్యక్తం చేశారు.



రాత్రి కుర్షిన వర్షానికి వేరే ఇంటిపై వడ్డ రేకులు



మోత్కుపల్లి గ్రామంలో గాలీ వానతో ప్రాథమిక పాఠశాల ఆవరణలో నెలకోరిగిన వేప చెట్టు



వర్షానికి నెలకోరిగిన టామాట పంట

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**-పాల్గొన్న ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే యాదయ్య, జడ్పిచైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రమణ



మహిళలకు కుట్టు మిషిన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

**షాబాద్ మార్చి18,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్సీ ఎల్.రమణ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండలంలోని బొబ్బిలి గ్రామంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని నిర్వహించారు.ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే కాలె యాదయ్య,జడ్పిచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి,జడ్పిటిసి అవినాష్ రెడ్డి హాజరై ముందుగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే యాదయ్య ఆవిష్కరించారు. అనంతరం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మాయిల్ కింద 100 మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్‌లను జడ్పిచైర్‌పర్సన్ అనితారెడ్డితో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ... .కెటిఆర్ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో 10 ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామన్నారు.సమస్యలను తెలుసుకుని అభివృద్ధి కార్యక్రమాలను వివరించేందుకు ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు.చేవెళ్ల ప్రాంతంలో సాగునీటి కోసం తాగునీటి కోసం నిర్మిస్తున్న పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టును త్వరలో పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని సిఎం కెసిఆర్ నిరంతరం కృషి చేస్తూ పరిశ్రమలు తెస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై అభివృద్ధిలో వివక్ష చూపుతుందని దేశంలో రైతు రాజ్యం రావాలని కిసాన్ సర్కారు కోసం కెసిఆర్ తపిస్తుంటే కేంద్ర అడ్డుకుంటుంది అన్నారు. కేంద్ర పన్నుతున్న కుట్రలను తిప్పి కొడుతూ..మరోసారి సిఎం కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేద్దామని పేర్కొన్నారు.ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ....పేద ప్రజలను ఆదుకుంటున్న సిఎం కెసిఆర్‌కు మరింత శక్తి యుక్తులను అందించేందుకు మనం కృసి చేద్దామన్నారు.రైతులకు ఎకరాకు రూ.10వేల పెట్టుబడి సహాయం రైతు చనిపోతే రూ.5లక్షల బీమాను ఏలాంటి మధ్య దలారులు ప్రేమేయం లేకుండా అందిస్తున్న ఏకైక సిఎం మన కెసిఆర్ అని కొనియాడారు.అనంతరం తీగల అనిత రెడ్డి మాట్లాడుతూ...కెసిఆర్ పేదలు,మహిళల పక్షపాతి అని కెసిఆర్ కిట్ 16 రకాల వస్తువులను మహిళలకు అందిస్తున్నారన్నారు.ఇది ఉన్నత సంపన్న వర్గాలలో ఇళ్లలో వాడే వస్తువులుగా ఉంటాయని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల కోసం తపించింది.మొట్టమొదట ఆలోచించింది.కెసిఆర్ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు మాత్రమేనని అన్నారు.మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని కార్యక్రమాలలో పాల్గొని అన్ని రంగాలలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తల్లికి బిడ్డ పెళ్లి భారం కాకుండా సిఎం కెసిఆర్ ఎవరు అడగకుండానే కళ్యాణ లక్ష్మి అందిస్తూ ఆదుకుంటున్నారని అన్నారు.పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ...చేవెళ్ల నియోజకవర్గంలో పార్టిని గెలిపించేందుకు భారీ మెజారిటీ అందించి షాబాద్ కంచు కోటని నిరూపిస్తాం అన్నారు.మంత్రి కెటీఆర్ స్ఫూర్తితో మండలంలో గతంలో వికలాంగులకు స్కూటీలను, పాఠశాల విద్యార్థులకు బేంచిలను అందించిన తరహాలో ప్రస్తుతం నిరుపేద మహిళలకు కుటు మిషన్లను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధిక దిగుబడుల కోసం రైతులకు శిక్షణ ఇవ్వాలి : మంత్రి



బోడుప్పల్‌లోని సీమ్యాప్ ఆవరణలో మొక్క నాటుతున్న మంత్రి మల్లారెడ్డి, సంజీవరెడ్డి, తదితరులు

**బోడుప్పల్, మార్చి 18 (ప్రభాతవార్త):**
రైతులకు అధిక దిగుబడులతోపాటు మంచి ఆదాయాన్ని ఇచ్చే పంటల సాగులో శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లోని కేంద్రీయ ఔషధ, సుగంధ మొక్కల పరిశోధన సంస్థలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శాస్త్రవేత్తల పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. అన్నం పెట్టే రైతులకు అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, సంస్థ డైరెక్టర్ ప్రమోద్ కుమార్ త్రివేది, బోడుప్పల్ కార్పోరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, మేయర్ బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ లక్ష్మీరవిగౌడ్, ప్రొఫెసర్లు, అధికారులు, పలువురు కార్పోరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లెఫ్టినెంటు కల్నల్ పార్థీవ దేహానికి కీసరలో ఘనంగా నివాళులు

**కీసర, మార్చి 18, ప్రభాతవార్త:**
అరుణాచల్ ప్రదేశ్‌లో ప్రమాదశాత్తూ సైనిక హెలికాప్టర్ కూలి మృతి చెందిన వీర జవాన్ లెఫ్టినెంట్ కల్నల్ ఉప్పల వినయ్ భాను రెడ్డి పార్థివ దేహానికి కీసరలో స్థానిక ప్రజలు శనివారం ఘనంగా నివాళులర్పించారు. యాదాద్రీ భువనగిరి జిల్లా బొమ్మల రామారంకు చెందిన ఉప్పల వినయ్ భాను రెడ్డి ఉద్యోగరీత్యా ఆర్మీలో చేరి లెఫ్టినెంట్ కల్నల్‌గా అరుణాచల్ ప్రదేశ్‌లో వీధులు నిర్వహిస్తున్నాడు. మృతుడు నగరంలోని మల్కాజ్‌గిరి దుర్గానగర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. కాగా ఈ నెల 16 వ తేదిన వీధుల్లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లో సైనిక హెలికాప్టర్ నడుపుతూ ప్రమాదవశాత్తూ కూలిపోవడంతో వినయ్ భానురెడ్డి మృతి చెందాడు. వినయ్ భానురెడ్డి పార్థివ దేహాన్ని మల్కాజ్‌గిరి దుర్గానగర్‌లోని ఇంటి నుండి తన స్వంత గ్రామం అయిన బొమ్మలరామారంకు కీసర మీదుగా ఊరేగింపుగా వెళ్లుచుండగా కీసర పట్టణంలోని ప్రజలు పార్థివ దేహానికి పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఊరేగింపు కార్యక్రమంలో కీసరలోని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



ఇటీవల సైనిక హెలికాప్టర్‌కూలిన సంఘటనలో మృతి చెందిన లెఫ్టినెంటు కల్నల్ ఉప్పల వినయ్‌భానురెడ్డి పార్థివ దేహానికి కీసరలో నివాళులర్పిస్తున్న ప్రజలు

## పార్కింగ్ అడ్డగా మారిన ఆర్టీసీ బస్టాండ్

**- రోడ్డు పైననే ఆగుతున్న బస్సులు - అధికారుల పర్యవేక్షణ ఎక్కడ...?**



బస్టాండ్ ఆవరణలో నిలిపిన ద్విచక్రవాహనాలు

**కొందుర్గు, మార్చి 18, (ప్రభాతవార్త) :**
ప్రయాణీకుల సౌకర్యం కోసం నిర్మించిన బస్టాండ్‌లో ప్రైవేటు వ్యక్తులు వాహనాలకు పార్కింగ్ అడ్డగా మారిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందుర్గు మండల కేంద్రములోని బస్టాండ్ నుంచి ప్రతినిత్యం షాద్‌నగర్, హైదరాబాద్, పరిగి పట్టణాలతో పాటు మారుమూల గ్రామలకు సైతం బస్సులు వెళ్లి వస్తుంటాయి. బస్టాండ్‌లో కనీస సౌకర్యం లేక ప్రయాణీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దానికి తోడు బస్సులు నడి రోడ్డుపైననే డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా ఆపి వెళుతున్నారు. ఎందుకు బస్టాండ్ ఆవరణలోపలకు బస్సులు రావడం లేదం టే ప్రైవేటు బస్సులు నడిపే డ్రైవర్లు ప్రయాణీకులను బెదిరించి మాట్లాడుతున్నారు. వివిధ పట్టణాలకు పనుల కోసం వెళ్లే వారు కళాశాలలకు వెళ్లే యువకులు వాహనదారులు తెల్లవారు జామునుంచి ఎద్దేచ్చ గా బస్టాండ్‌లో పార్కింగ్ చేసి వెళ్తున్నారు. ప్రయాణీకుల సౌకర్యమే తమ సంస్థ లక్ష్యమని చెప్పే ఆర్టీసీ అధికారులు బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు, ప్రయాణీకులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు కల్పించి బస్సులన్ని బస్టాండ్ ఆవరణలోకి వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని, అలాగే బస్టాండ్‌లో వెంటనే కంట్రోలర్‌ను నియమించాలని మండల ప్రజలు, ప్రయాణీకులు కోరుతున్నారు.

## వేసవిలో ఎలాంటి సమస్యలు లేకుండా తాగునీరు అందించాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వేసవిలో ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వచ్ఛమైన నీరు అందించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పేర్కొన్నారు.శనివారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,డిఆర్‌ఓ అశోక్ కుమార్‌లతో పాటు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,జడ్పి సీఈఓ ,డిపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవిలో మార్చి నుండి జూన్ మాసం వరకు తాగు నీటి సమస్యలు ఎక్కువగా ఉంటాయని మిషన్ భగీరథ గ్రిడ్,ఇంట్రా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో బాగా పని చేసి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం నీటి సమసనయ పరిష్కారానికి పెద్ద ఎత్తున కృషి చేసి ఇంటింటికి తాగునీరు అందించడం జరుగుతుందన్నారు.లక్ష్యానికి అనుగుణంగా పనిచేసే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా క్షేత్రస్థాయిలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని,ప్రతి మున్సిపల్,గ్రామపంచాయతీ అన్ని హ్యాపిటేషన్లలో సక్రమంగా నీరు అదే విధంగా పంచాయతీ రాజ్,మున్సిపల్ ,మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పనిచేసి వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరా చేయాలన్నారు.నీటి సరఫరా చేసే పైప్‌లైన్‌లలో లీకేజిలు లేకుండా చూసుకోవాలని, కొత్తగా చేపట్టే పైప్‌లైన్ కొరకు చేపట్టే తవ్వకాలకు ముందు మిషన్ భగీరథ గ్రేడ్,ఏంట్రా, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, మున్సిపల్ ఇంజనీర్లు అందరూ సంప్రదించుకొని నీటి సరఫరా పైప్‌లైన్‌లకు నష్టం కలగకుండా తవ్వకాలు చేపట్టాలన్నారు.పరిగిలో పైప్‌లైన్ లీకేజ్ వల్ల తాగునీటిలో మురుగునీరు కలిసి కలుషితమై కొంతమంది అస్వస్థతకు గురైనట్లు గుర్తు చేస్తూ,ఇక ముందు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలన్నారు.కలుషిత నీరు తాగడం వల్ల ప్రజలకు హాని జరిగితే సంబంధిత అధికారులపై తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.వేసవిలో నీటి సమస్యలు తలెత్తకుండా,లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకుంటూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని అన్నారు.అన్ని గ్రామ పంచాయతీలు హ్యాబిటేషన్లలో నీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నట్లు ఎంపిడివోలు, ఎంపిఓలు ,మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించుకుంటూ నీటి సరఫరా సరిగా జరిగేలా చూడాలన్నారు.నీటి సరఫరాపై వచ్చే శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు.తాగునీరు,విద్యుత్ సమస్యలు పల్లె ప్రగతిలోని 10 అంశాలపై వచ్చేవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యటించి చేపట్టిన పనులను పరిశీలించడం జరుగుతుందన్నారు. నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆధ్యాత్మికత, భక్తి భావన కలిగి ఉండాలి

### -సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి

**కడ్తాల్, మార్చి 18 ప్రభాతవార్త :**
శ్రవణా నక్షత్రం, ఫాల్గుణ మాసం చివరి ఏకాదశి సందర్భంగా కడ్తాల పట్టణ కేంద్రంలో వెలసియున్న శ్రీశ్రీ భూనిలా సమేత లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక అర్చన, హనుమంతుడి విగ్రహానికి అభిషేకం, సింధూర ధారణ తో పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని, పెద్దలు, గురువుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వెంకటేశ్వరశర్మ, ఆలయ అనువంశిక అర్చకులు శ్రీధర్, పంతులు వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, అశోక్, రామచంద్రారెడ్డి, వెంకటేష్, నాగార్జున, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలి



**షాబాద్ మార్చి18,ప్రభాతవార్త :**
ప్రైవేటు పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత కడమంచి నారాయణ దాసు పేర్కొన్నారు.శనివారం షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి,పోతుగల్ కస్తూర్బా బాలిక పాఠశాల,షాబాద్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న 400మంది విద్యార్థులకు పరీక్ష పాడ్స్‌ను ఆయా పాఠశాల హెడ్మాస్టార్‌లతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా నారాయణ దాసు మాట్లాడుతూ...విద్యార్థుల తల్లిదండ్రులు చిన్నతనంలో పెళ్లిళ్లు చేయకుండా ఉన్నత విద్యపైన దృష్టి సారించాలన్నారు.సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను స్మరిస్తూ విద్యాభ్యాసం చేస్తే బాలికలు విద్య రంగంలో రాణిస్తారని తెలిపారు. 10వ తరగతిలో విద్యార్థులు 10కి 10 పాయింట్స్ సాధిస్తే ప్రోత్సాహం అందిస్తానని పేర్కొన్నారు.అనంతరం నారాయణ దాసుని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాధి భాస్కర్,నరసింహులు,ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ,నరసింహులు,నాగిరెడ్డి,శ్రీనివాస్,కృష్ణ కుమారి,వాంఛాయ ఉపాధ్యాయులు, విట్టల్,దేవిడ్,అనురాధ,జైపాల్,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో ఇసుక ఫిల్టర్ల ధ్వంసం



**తలకొండపల్లి మార్చి18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో అక్రమంగా నడుస్తున్న ఇసుక పిల్లలను ధ్వంసం చేశారు.మండలంలోని చుక్కాపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తయారు చేసిన నాలుగు ఫిల్టర్‌లను ధ్వంసం చేశారు.శనివారం మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇసుక ఫిల్టర్‌ను దోవసం చేశారు.ఆర్ఐ మంజుల ఆధ్వర్యంలో శుక్ర,శనివారాలలో అక్రమంగా నిర్వహిస్తున్న ఫిల్టర్లను ధ్వంసం,మండలంలో మిగతా గ్రామాల్లో అక్రమంగా నిర్వహిస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ కృష్ణ తెలిపారు.

## పోచమ్మ ఆలయంలో విగ్రహాలకు విరాళం



విరాళం అందిస్తున్న కెఎస్ఆర్ ట్రస్టు సభ్యులు

**దోమ.మార్చి 18 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మైలారం గ్రామంలో పోచమ్మ ఆలయంలో విగ్రహాల ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు.ఈ విషయంపై గ్రామస్తులు కెఎస్ఆర్ ట్రస్టు ఛైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి,బిఎంఆర్ ట్రస్టు ఛైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డిలను కలిసి విరాళం అందించాలని కోరారు. ఈవిషయంపై కెఎస్ఆర్ ట్రస్టు ఛైర్మెన్ శరత్‌కుమార్‌రెడ్డి అందుబాటులో లేనందున తన అనుచరులైన పాలేపల్లి గ్రామానికి చెందిన అజయ్ కుమార్‌రెడ్డి,ఓబిసి జిల్లా అధ్యక్షులు మేకల యాదయ్య ద్వారా విగ్రహాల ఏర్పాటుకు 30 వేలు రూపాయలు ఆలయనిర్వాహకులకు విరాళం అందజేశారు.బిఎంఆర్ ట్రస్టు ఛైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి తాను అందుబాటులో లేనందున కుల్కచర్ల మండల యంపిటిసిల పోరం అధ్యక్షులు రాంలాల్ ద్వారా 20వేలు రూపాయలు విగ్రహాల ఏర్పాటు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో కెఎస్ఆర్ ట్రస్టువారు,బిజెపి మండల కార్యదర్శి నర్సిములు,అడ్వకెట్ ప్రతాప్‌గౌడ్,రాజు,గ్రామస్తులు మాటూరి నర్సిములు,రత్నయ్య,బిఎంఆర్ ట్రస్టు వారు ఎం.నర్సిములు, నర్సింగ్, శంకర్,సురేందర్,వెంకట్,సత్యనారాయణ,రాములు,పాల్గొన్నారు.

## కొర్రెముల వాసికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన గాలి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు శనివారం గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 25 వేల చెక్కును అందజేశారు. కొర్రెముల గ్రామ నివాసి సత్యనారాయణ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో ప్రైవేటు ఆస్పత్రిలో చేరి వైద్యం చేయించుకోగా అందుకు అయిన ఖర్చులో కొంత భాగం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరు చేసిందని తెలిపారు. మంజూరు అయిన చెక్కును సర్పంచ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు డి. ఆంజనేయులు మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణసంకటంగా కొర్రెముల నారపల్లి రోడ్డు నిర్మాణ పనులు

### గుత్తేదారు నిర్లక్ష్యంతో తరచుగా ప్రమాదాలకు గురౌతున్న స్థానికులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**
రోడ్డు నిర్మాణదారులు ముందస్తు చర్యలు చేపట్టకుండా రాత్రికి రాత్రే ఎక్కడిబడితే అక్కడ గుంతలు తవ్వుతుండటంతో ప్రయాణీలకు ప్రాణసంకటంగా మారింది. రోడ్డు నిర్మాణ గుత్తేదారు నిర్లక్ష్యం కారణంగా రాత్రికి రాత్రి తవ్విన గుంత కారణంగా పలువురు ప్రయాణీకులు గాయాల పాలైన సంఘటన కొర్రెముల పంచాయతీ పరిధిలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల పంచాయతీ పరిధిలోని ప్రత్యూష కాలనీవాసులు పలువురు రోడ్డు నిర్మాణం కొరకు కోరకు తవ్విన గుంతలో పడి గాయాలపాలైనారు. ద్వీచక్రవాహనదారులు, కార్లు, ఆటోలు రోడ్డు నిర్మాణం కొరకు తవ్విన గుంతలో పడి ప్రమాదానికి గురైనారు. ఇటీవల నారపల్లి నుండి కొర్రెముల మీదుగా ఏదులాబాద్ ఓఆర్ఆర్ వరకు రోడ్డు అభివృద్ధి పనులు ప్రభుత్వం చేపట్టింది. దీంతో రోడ్డు నిర్మాణ కాంట్రాక్టు పొందిన గుత్తేదారు రోడ్డుకు ఇరువైపుల రాత్రికి రాత్రి తవ్వకాలు చేపట్టారు. తవ్వకాల సందర్భంగా ప్రజల ప్రాణాలకు ముప్పులేకుండా ముందస్తు సమాచారం ఇవ్వడంతో పాటు ప్రయాణీకులకు ప్రత్యామ్నాయ మర్గాల గుండా రాకపోకలు సాగించేందుకు పరిష్కరం చూపకుండా ఇష్టానుసారంగా రాత్రికి రాత్రి కందకాలు, గుంతలు తవ్వి వదిలివేస్తూండటంతో ప్రయాణీకులు, పాదచారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కొర్రెముల పంచాయతీ పరిధిలోని ప్రత్యూష కాలనీవాసులు రాకపోకలు సాగించే రోడ్డును రాత్రికి రాత్రే తవ్వేశారు. కాలనీవాసులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. తవ్విన గుంతల్లోకి వర్షపునీరు వచ్చి చేరడంతో కాలనీవాసులకు తవ్విన గుంత ఏమేరకు లోతుగా ఉందో తెలియక ప్రమాదాలకు గురైనట్లు కాలనీవాసులు తెలిపారు. దీంతో శనివారం తెల్లవారుజామున ఇండ్ల నుండి బయటకు వివిధ పనుల నిమిత్తం వేళ్లే ప్రయాణీకులు నీటి అడుగున ఉన్న గుంతలో పడి ద్వీచక్రవాహనదారులు, కార్లు గుంతల్లో పడి ప్రమాదాలకు గురైయ్యారు. దీంతో కాలనీవాసులు ఇటు అధికారులు, అటు గుత్తేదారు వ్యవహరించిన తీరుపట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా తవ్వడం, తవ్విన గుంతను పూడ్చకపోవడం కనీసం సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రభుత్వ అధికారుల తీరుపట్ల తీవ్ర ఆసహనం వ్యక్తం చేస్తున్నారు. పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్న రోడ్డు నిర్మాణంతో గత పక్షం రోజులుగా కొర్రెముల, మక్త గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా కొత్తగా ప్రత్యూష కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందులు కల్గించే విధంగా సదరు కాంట్రాక్టర్ వ్యవహారించడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు కల్పించుకుని ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



కొర్రెముల, నారాపల్లి రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా ముందస్తు సమాచారం ఇవ్వకుండా కందకం తవ్వడంతో ప్రత్యూష కాలనీ రోడ్డులో కారు గుంతలో పడిన దృశ్యం

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### -ఘనంగా స్వామివారి సేనాధిపతి ఉత్సవం -పట్టణంలో స్వామివారి ఊరేగింపుతో ప్రత్యేక పూజలు



స్వామివారి సేనాధిపతి ఉత్సవ ఊరేగింపు దృశ్యం



పుట్టమన్నుకు పూజలు చేస్తున్న అర్చకులు

**కొడంగల్, మార్చి18ప్రభాతవార్త**
రెండవ తిరుపతిగా వెలుగొందుతన్న కొడంగల్ శ్రీమాహలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు సాయంత్రం విశ్వగురువు విష్వక్సేనుల అద్వర్యంలో వైభవంగా అంకురార్పణతో ఆగమోక్తంగా శ్రీవేంకటేశ్వర స్వామి భాగంగా స్వామివారి బ్రహ్మోత్సవాలను ప్రారంబించారు. శనివారం సాయంత్రం తిరుమల తిరుపతి అర్చక బృంధం అద్వర్యంలో స్వామివారి ఊరేగింపుతో ఆర్టీసి బస్టాండ్ వెనుక భాగంలో పారువేట మంటపానికి ఊరేగింపు కొనసాగింది.పారువేట మండపంలో విష్వక్సేనుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భూమాతకు పూజలు చేశారు.అక్కడే ఉన్న పుట్టకు పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి సేనాధిపతి ఉత్సవం,మృత్యంగ్రహణం,అంకురార్పణ గావించారు.సేనాధిపతి ఉత్సవాలకు పట్టణంతో పాటు పరిసర గ్రామాలను తరలివచ్చిన ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.అనంతరం పుట్టమట్టిని తీసుకువెళ్ళి ఆలయంలో నవధాన్యలతో కుండలో వేసి ఉంచితే 10రోజుల్లో పూర్తిస్ధాయిలో మొలకెత్తితే ప్రజలకు సౌభాగ్యం కలుగుతుందని ప్రచారంలో ఉంది.బ్రహ్మోత్స వాల్లో భాగంగా ప్రతిరోజు ఉదయం,సాయంత్రం వరకు తిరుపతి మాదిరిగానే ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతు భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించడాన్ని ఈ ప్రాంత ప్రజలు తమ అదృష్టంగా భావించాలని టిటిడి అర్చకులు అన్నారు.బ్రహ్మోత్సవాల్లో జరిగే ప్రత్యేక కార్యక్రమాలతో కన్నుల పండువగా జరిగే ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు.చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి అందంగా రంగవల్లులు తీర్చిదిద్దారు.కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రాచీన భారతీయ కళలు సంస్కతి పరీరక్షణకు సహకారం మరువలేనిది

### -శ్రీ సచ్చిదానంద సరస్వతి

**శామీర్‌పేట్, మార్చి 18, ప్రభాతవార్త:**
ప్రాచీన భారతీయ కళలు, సంస్కతిని పరీరక్షించేందుకు శ్రీ శంకర గురుకుల వేద పాఠశాల గత 39 సంవత్సరాలుగా చేస్తున్న కృషి అభినందనీయమని శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ అన్నారు. శామీర్‌పేట్‌లోని శ్రీ శంకర గురుకుల వేద పాఠశాలలో వేద సదనం బ్లాక్ ఏర్పాటు కొరకు అరబిందో ఫార్మా పౌండేషన్ కార్పోరేటు సామాజిక బాధ్యత కింద మూడు కోట్ల నిధులు కేటాయించింది. కేటాయించిన నిధులతో మూడు కోట్ల నిధులతో 300 మంది విద్యార్థులకు నిర్మించిన 30 తరగతి గదులప్రారంబోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ మాట్లాడుతూ శ్రీ శంకర గురుకుల వేద పాఠశాల జంట నగరాలు అయిన సికింద్రాబాద్, హైదారాబాద్‌లో వేద బోధన అందించేందుకు 1984 స్థాపించబడి గత 39 సంవత్సరాల్లో ఎందరో వేద పండితులను తయారు చేసిన ఘనత ఈ పాఠశాలకు దక్కుతుందని అన్నారు. ప్రతి సంవత్సరం 150 మంది విద్యార్థులకు ఉచిత విద్య, భోజన వసతి, నివాసం కల్పించడం వంటి సదుపాయలు ఈ పాఠశాలలో ఉన్నాయని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ప్రాచీన సంస్కతిని రక్షించే వేద పాఠశాలకు సహకారం అందించడానికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అరబిందో ఫార్మ పౌండేషన్ అందించే నిధులతో వేద సదనం బ్లాక్ ఏర్పాటు చేసి వేద విద్యతో పాటు యోగా, ధాన్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. 360 డిగ్రీల లెర్నింగ్ మాడ్యుల్ అందించడం ద్వారా విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యత కల్గుతుందని అన్నారు. మన మహిమాన్విత వేద వారస్వతానినన ప్రాచీన భారతీయ ఆచార వ్యవహారాలను పరీరక్షించేందుకు అరబిందో ఫార్మా అందిస్తున్న సహకారం ఏనలేనిదని అన్నారు. ఈ సందర్భంగా అరబిందో ఫార్మా పౌండేషన్ ఎండీ. వైస్ ఛైర్మన్ కె. నిత్యానందా రెడ్డి మాట్లాడుతూ శ్రీ శంకర గురుకుల వేద పాఠశాల వారు సమాజం పట్ల కనబరుస్తున్న అంకితభావం, సహకారం పట్ల అభినందిస్తున్నట్లు తెలిపారు. కొత్త బ్లాక్‌ను ప్రారంభించం పట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు జడ్జిలు వి. రామసుబ్రమణ్యన్, పామిడిఘంటం నర్సింహ, కేంద్ర రక్షణశాఖ ప్రతినిధులు సతీశ్‌రెడ్డి, ఫార్మా పౌండేషన్ ఛైర్మన్ కె. రఘునందన్, డైరక్టర్ ఎం. శివకుమారన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



.శామీర్‌పేట్‌లోని శ్రీ శంకర గురుకుల వేద పాఠశాలలో 3 కోట్లతో నిర్మించిన వేద సదనం బ్లాక్ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడుతున్న శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ, ప్రక్కన తదితరులు.

## దోర్నల్‌పల్లిలో ఆయుర్వేద వైద్య శిబిరం



చికిత్స చేయించుకుంటున్న సర్పంచ్ యాదయ్యసాగర్

**దోమ.మార్చి 18 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి గ్రామంలోని పంచాయతీ ఆవరణలో శనివారం ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భముగ గ్రామసర్పంచ్ యాదయ్య సాగర్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ఆయుర్వేద మందులు వాడాలని సూచించారు.గ్రామములో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం గ్రామస్తులు సంతోషిస్తున్నారని అన్నారు.ఆయుర్వేద మందుల ద్వారా వ్యాదులు నయం చేసుకోవచ్చని తెలిపారు.గ్రామస్తులకు పరీక్షలు జరిపి ఉచితంగా ఆయుర్వేద మందులు అందించారు.కార్యక్రమలో ఆయుర్వేద డాక్టర్ రేణుక,వైద్యసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

## కొల్చారం నూతన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ప్రభాకర్

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:**
కొల్చారం మండల నూతన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా ప్రభాకర్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ గతంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసిన శ్రీహరి కౌడిపల్లికి బదలీ అయ్యారు. ఆయన స్థానంలో కొల్చారం రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌గా పెద్దశంకరంపేట నుండి ప్రభాకర్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. శుక్రవారం సాయంత్రం పదవీ బాధ్యతలు చేపట్టారు. అలాగే తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా రాజ్యం శ్రీనివాస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. రాజ్యం శ్రీనివాస్ కౌడిపల్లి నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు అన్నారు.

## సమాచార హక్కు చట్టం గురించి అందరూ తెలుసుకోవాలి

**వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త):** సమాచార హక్కు చట్టం గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మఠం మహిపాల్‌యాదవ్ పేర్కొన్నారు. వర్గల్ మండలం గౌరారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు సమాచార హక్కు చట్టం ఆర్‌టిఐ ద్వారా గ్రామపంచాయతీలో ఎన్ని నిధులు ఉన్నాయని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయి దేనికి ఖర్చు పెట్టారు అనే సమాచారాన్ని అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి విడుదలైన నిధులు ఎన్ని, వాటి ఖర్చుల వివరాలు తెలుపాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కంటి దేవేందర్‌రెడ్డి, వర్గకొండ వెంకటేష్, మంకి యాదగిరి, గుండు మహేష్‌గౌడ్, పల్లె నాగరాజుగౌడ్, దాచారం నాగార్జున్, పూదరి ప్రశాంత్‌గౌడ్, మఠం కుమార్‌యాదవ్, పాశం నిఖిల్‌రెడ్డి, రాజపేట రాములుగౌడ్ పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలకు చేయూత

### -జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్

**వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త):** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, బ్యాంకు రుణాలు సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా ఎదగాలని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ అన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ఐకెపి ద్వారా బ్యాంకు రుణంతో వర్గల్‌కు చెందిన కాస మాధవి ఏర్పాటు చేసుకున్న కిరాణా దుకాణాన్ని సర్పంచ్ గోపాల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం యాదగిరి, సిసి సత్యనారాయణ, సుభాష్‌గౌడ్, భాస్కర్, పద్మలత, విజయ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త):** యువత స్వయం ఉపాధితో ఎదగాలని రాష్ట్ర ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రజ్ఞాపూర్‌లో మున్సిపల్ ఛైర్మన్ ఎన్‌సి.రాజమౌళితో కలిసి ఆర్ ఫైన్ ఆర్ట్స్ స్టూడియోను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. చిలుముల రవీందర్ ఈ స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, మాజీ కౌన్సిలర్ తుమ్మ శ్రీనివాస్, తుమ్మ నర్సింలు, జిలాని తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రోజాశర్మ

## మహిళల ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

### జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ : రోజాశర్మ

**చిన్నకోడూరు, మార్చి 18, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లిలో శనివారం రుతు ప్రేమపై మహిళలకు నిర్వహించిన అవగాహన సదస్సులో అమె పాల్గొని మాట్లాడారు. ప్రతి మహిళ అరోగ్యంపై దృష్టి పెట్టాలని అన్నారు. పరుషులతో సమానంగా స్త్రీలు అన్ని రంగాలల్లో రాణిస్తున్నారని తెలిపారు. ప్లాస్టిక్ కప్స్ వినియోగిస్తే క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని ప్రతి మహిళ క్లాత్ ప్యాడ్స్‌ను వినియోగించాలన్నారు. మహిళలు అరో గ్యంగా ఉంటేనే కుటుంబాలు అరోగ్యంగా ఉంటాయన్నారు. కార్యక్ర మంలో ఎఎంసి చైర్మన్ వనితరవీందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కుంటయ్య, సర్పంచ్ స్వరూప ఎల్లగౌడ్, ఎంపిటిసి పద్మ మల్లేశంగౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఎపిఎం మహిపాల్, ఉప సర్పంచ్ షాదుల్లా, జిల్లా, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్



సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త :**
సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని బిజెఆర్ చౌరస్తా వద్ద సెర్ప్ జెఏసి అధ్వర్యంలో సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. సెర్ప్ జెఏసి నాయకులు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఇచ్చిన మాట కట్టుబడి సెర్ప్ ఉదో్యగులకు పే స్కేల్ ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేశారు సెర్ప్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కరుణాకర్‌రావు, వాసుదేవ్, అంజనేయులు, శ్రీనివాస్, మైపాల్, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కొమురయ్య, నరసయ్య, ధర్మసాగర్, రాజయ్య, విజయనిర్మల, కవిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

### -మండల విద్యాధికారి నీలకంఠం

**కొల్చారం, మార్చి18 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోతంశెటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యా ధికారి నీలకంఠం అధ్యక్షతన 6-10 తరగతి విద్యార్థుల తల్లిదండ్రు లకు శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీలకం ఠం మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులందరూ ఇంటి వద్ద వారి టైమ్ టేబుల్ ప్రకారం ప్రిపేర్ కావాలని, టీవీలకు, మైబైల్స్‌కు, ఫం క్షన్లకు దూరంగా ఉండాలని, అభ్యాస దీపికలను బాగా ప్రాక్టీస్ చేయా లని, విద్యార్థుల తల్లిదండ్రులు ఒత్తిడి లేకుండా చదివేలా ప్రోత్స హించాలని సూచించారు. సీ గ్రేడ్ విద్యార్థులు ఇంటి వద్ద ముఖ్యమైన జవాబులను చదివి అందరూ ఉత్తీర్ణత అయ్యేలా చూడాలన్నారు. అదేవిధంగా మన ఊరు మన బడి కింద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎస్ఎంసీ ఛైర్మన్ ఎస్. యాదగిరి, కోఆప్షన్ సభ్యులు పి. రాంకిషన్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శిక్షణలో ప్రాథమిక అవగాహన కల్పించనుంది

శామీర్‌పేట మార్చి18,ప్రభాతవార్త : అందరూ అత్యంత ఆసక్తిగా వేచి చూస్తున్న బిఎండబ్ల్యు మోటోరాడ్ శిక్షణా కార్యక్రమం జీఎస్ ఎక్స్‌పీరియన్స్ 2023ను హైదరాబాద్‌లో ప్రారంభించింది.అనుభవం దాని సహజ నివాస స్థలంలో బిఎండబ్ల్యు మోటోరాడ్ క్లాస్ - లీడింగ్ లెజెండరీ జీఎస్ శ్రేణిలో అసాధారణ సామర్థ్యాలను ఆస్వాదించేందుకు రైడర్‌లను ఒక ప్రత్యేక అవకాశాన్ని అందిస్తోంది.రెండు రోజుల క్యూరేటెడ్ శిక్షణా సెషన్‌లు బిఎండబ్ల్యు అడ్వెంచర్ మోటార్ సైకిల్‌దారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి.మరియు 18-19 మార్చి తేదిలలో వికారాబాద్ ఫారెస్ట్‌లో నిర్వహించబడతాయి.11 నగరాల్లోని జీఎస్ ఔత్సాహికుల కోసం బిఎండబ్ల్యు ఎం మోటోరాడ్ ఈ రెండు రోజుల లీనమయ్యే బ్రాండ్ అనుభవాన్ని అందిస్తుంది.శిక్షణలో మోటార్‌సైకిల్ గురించిన ప్రాథమిక అవగాహన,సరైన రైడర్ పొజిషన్‌పై అవగాహన కల్పించనున్నారు.

## అధికారుల గైర్హాజరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం

**హుస్నాబాద్, మార్చి18,ప్రభాతవార్త**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే సర్వసభ్య సమావేశానికి డివిజన్ స్థాయి అధికారులు గైర్హాజరుపై ప్రజా ప్రతినిధులు మండిపడ్డారు.శనివారం రోజున హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయగా ఈకార్యక్రమానికి ఎంపిపి లకావత్ మానససుభాష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నిర్వహించే సమావేశాలకు ఉన్నత స్థాయి అధికారులు రాకుంటే సమస్యలు ఎలా పరిష్కారమౌతాయని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పోతారం గ్రామానికి మిషన్ భగీరథ నీరు రావడం లేదని ఎంపిటిసి శ్రీనివాస్ ఆ శాఖ ఏఈని నిలదీశారు. తమ శాఖకు చెందిన డివిజన్ అధికారులు కార్యాలయంలో ఉన్నా సమావేశానికి రావడం లేదని ఆరోపించారు.వచ్చేది ఎండా కాలం అని ప్రజలు రోడ్డేక్క ముందే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో ఆయిల్‌ఫామ్‌పై అధికారులు కనీసం రైతులకు అవగాహన సైతం ఏర్పాటు చేయడం లేదని ఆరోపించారు. ఇక నూతన రేషన్ కార్డులు ఇవ్వరా అంటూ తహశీల్దార్ గియాస్ ఉన్నిసా బేగంపై ఫైరయ్యారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బిపి షుగర్ గోలీలు అందడం లేదని వైద్య శాఖ అధికారులు ఈ విషయంలో సక్రమంగా పనిచేయాలని మందలించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ సర్పంచ్ రోగిని తీసుకుని వస్తే రెండు గంటలు పట్టించుకోలేదని,ఒక సామా న్యులు వస్తే ఏం వైద్యం చేస్తారని ప్రశ్నించారు.ఎంపిపి లకావత్ మానససుభాష్ మాట్లా డుతూ వైద్యం విషయంలో నిర్లక్ష్యం వహించ వద్దని,వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని వైద్యాధి కారులను హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడివొ కుమార స్వామి,తహశీల్థార్ పాల్గొన్నారు.

### ఆడపడుచు వివాహానికి పుస్తె మెట్టెలు బహూకరణ

**పటాన్‌చెరు, మార్చి18 ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో పిచ్చకుంట్ల యాదగిరి కూతురు వివాహానికి పటాన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్, కృష్ణలు పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల శ్రీకాంత్, నిరుడు నర్సింలు, మహేష్, పిచ్చకుంట్ల లక్ష్మణ్, చాకలి సాయి, గుడిసెల శ్రీకాంత్ ఉన్నారు.

## ఏడాకులపల్లి చౌరస్తాలో డంక్ అండ్ డ్రైవ్

**ఝరాసంగం, మార్చి 18, ప్రభాతవార్త:** మండలంలోని ఏడాకులపల్లి చౌరస్తాలో శనివారం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి డంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వాహనాల చోదకులకు పరీక్షలు నిర్వహించారు. అటుగా వాహనాలపై వెళుతున్న వాహనాల చోదకులను ఆపి వాహనాల పత్రాలను పరిశీలించి డ్రైవర్‌ను డంక్ ఆండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతు వాహనాలను నడిపే వ్యక్తులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్సులతో కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు తోలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆయుష్మాన్ భారత్ శిక్షణ శిబిరం ప్రారంభం



**తలకొండపల్లి మార్చి18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రంలో ఆయుష్మాన్ భారత్ శిక్షణ శిబిరాన్ని జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆచారి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ....పూర్తి ఉచితంగా రూ.5లక్షల వరకు కుటుంబం మొత్తానికి ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవచ్చని ప్రజలకు వివరించారు.అదేవిధంగా ఈ కార్డు ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు అందరూ అర్హులే కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోస్ట్ ఆఫీస్ లో 399 రూపాయలు చెల్లించి తీసుకోవచ్చని 10లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి శానమోని పాండు ప్రసాద్,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి నీలకంటి పాండు, బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్,బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి మహేషన చంటి శ్రీశైలం,రమేష్, పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



**తలకొండపల్లి మార్చి18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన 5 లక్షల రూపాయల సిసి రోడ్డు పనులను సర్పంచ్ రఘుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నరోత్తం రెడ్డి,జనార్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటయ్య,నర్సింహ రెడ్డి,వార్డు సభ్యుడు బాల కుమార్ గౌడ్,బ్రహ్మచారి,మల్లేష్ ,శేఖర్,నర్సింహ,చంద్రమౌళి,రమేష్ గౌడ్,గుమ్మడి రాజు,తిరుపతి రెడ్డి,నాగోజి,తదితరులు పాల్గొన్నారు.

## త్రిబుల్ ఆర్ వివాహ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు

**నందిగామ మార్చి28,ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ రేగొండ రవిందర్ రెడ్డి కుమారుడు రంజిత్ రెడ్డి వివాహం శనివారం కేఎల్సిసి కన్వెన్షన్ గార్డెన్లో ఘనంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,షాద్నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు,పారిశ్రామిక వేత్తలు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు నూతన వధూవరులు సంజనారెడ్డి - రంజిత్ రెడ్డిలను ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,నందిగామ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమార స్వామి గౌడ్,చంద్రాపాల్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పురుషోత్తం రెడ్డి,జితేందర్ రెడ్డి,నందిగామ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు,బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జిల్లెల జనార్ధన్ రెడ్డి,గంగి శేట్టి,శ్రీశైలం,రేగోండు భీంరెడ్డి,వంకాయల కృష్ణా రెడ్డి,వంకాయల నారాయణ రెడ్డి,రేగోండ రాధకృష్ణ రెడినడ,రెగోండ రఘునందన్ రెడ్డి,ఆర్.రమేష్ రెడ్డి,పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి,సీతారాం,చిల్కమారి నర్సింలు,అంజి యాదవ్,టి.జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సామాజిక వేత్త సరోత్తం రెడ్డికి మాతృవియోగం

**- సంతాపం తెలిపిన రాజకీయ ప్రముఖులు,అధికారులు**

**నందిగామ మార్చి18,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చెగూరుకు చెందిన ప్రముఖ సామాజిక వేత్త చెరుకు సరోత్తం రెడ్డి తల్లి విమలాదేవి (98) శుక్రవారం రాత్రి మృతి చెందారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్థతకు గురైన ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.మంచి సేవ దృక్పథం కల్గి ఉన్న విమలా దేవి సేవలను కొనియాడుతూ..పలువురు రాజకీయ ప్రముఖులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,అధికారులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విమలాదేవి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.

## సిఎంఆర్ఎఫ్ పథకం పేదలకు వరం : జడ్పీటిసి జంగారెడ్డి



సిఎంఆర్ఎఫ్ చెక్కును అందిస్తున్న జడ్పీటిసి బి జంగారెడ్డి

**కందుకూరు, మార్చి 18, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరం లాంటిదని ఆపద సమయంలో ఆపన్న హస్తం అందిస్తుందని కందుకూరు జెడ్పీటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన సామ యాదగిరిరెడ్డి అనారోగ్య సమస్యతో బాధపడుతు నాన్యమైన వైద్యం కోసం పెద్దమొత్తంలో ఖర్చు అయిన నిరుపేద కుటుంబానికి స్తానిక శాసన సభ్యులు రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి చొరవ వలన సిఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరి అయిన రూ 45,000 వేల రూపాయల చెక్కును లబ్దిదారులకు శనివారం స్తానిక సర్పంచ్ యస్ మల్లారెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో నిరుపేదలైన వారందరికి నాన్యమైన వైద్యం అందిచాలని ముఖ్య మంత్రి కేసిఅర్ ప్రభుత్వం చిత్తశుద్దితో పనిచేస్తుందన్నారు. సిఎం ఆర్ఎఫ్ పథకం ద్వారా పేద ప్రజలలో బరోసా కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ పార్టీ నాయకులు కె విఘ్ణేశ్వర్రెడ్డి, బి ధీక్షిత్రెడ్డి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల నియోజకవర్గం నుండి 150 మంది భక్తులు కాశీ యాత్రకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ను వెళ్తున్న భక్తులకు కాషాయ కండువాలతో చేవెళ్ల నియోజకవర్గం బిజెపి నాయకులు వర్రీ తులసిరామ్ విజయ్ కుమార్, బిజెపి సినాయర్ నాయకుడు ప్రభాకర్రెడ్డి, టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నివాస్, మీసాల వంశీ తదితరులు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

# ప్రజా ప్రతినిధులు అడ్డుకుంటే..సమస్యలు ఎలా తీరుతాయి

**-సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 18,(ప్రభాతవార్త):**
గ్రామాల్లో తలెత్తిన సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెల్లకుంటే ఎలా పరిష్కారం అవుతాయని షాద్నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యాదమ్మ అధ్యక్షతన, ఎంపిడిఓ మహేష్బాబు ఆద్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం 11గంటలకు ప్రారంభమైన సమావేశంలో వివిద శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. సభ్యులు పలు ప్రశ్నలు సందించారు. మొదటగ వ్యవసాయ శాఖ సంబందించిన నివేదికను ఏఓ కృష్ణమోహన్ వినిపించారు. 24 రైతుభీమా ధరకాస్తులో నాలుగు మాత్రమె పెండింగ్లో ఉన్నాయని అన్నారు. 95శాతం ఈకెవైసి పూర్తి అయిందని అన్నారు. ఆరోగ్యశాఖ డాక్టర్ అమృత నివేదికను వినిపించారు. చౌదరిగూడకు అస్పత్రి మంజురు చేయాలని సభ్యులు ఎమ్మెల్యేను కోరారు. మిషన్ భగీరథ పైపు లీకేజిల విషయంలో అధికారులు పట్టించుకోవడం లేదని ఎదిర సర్పంచ్ బాల్రాజు ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా బిల్లుల చెల్లింపు జాప్యం జరుగుతుందని సర్పంచ్ భూపాలచారి, శివమౌళి, బాబురావులు సభా దృష్టికి తీసుకువచ్చారు. చెట్లకు నీరు పోయడం పాదులు చేయడం వంటి పనులకు ఉపాధి కూలీలను కేటాయించాలని ఏపిఓ ప్రవళిక దృష్టికి తెచ్చారు. సిసి రోడ్డు బిల్లుల చెల్లింపు పనుల కేటాయింపు సరిగ్గా జరగడం లేదని ఈ సందర్భంలో ఎమ్మెల్యే పిడితో ఫోన్లో మాట్లాడారు. ఉద్యానవన శాఖ సంబందించిన సబ్సిడిలు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని శాఖ అధికారిణి ఉషారాణి తెలిపారు. పెద్ద ఎల్కిచర్ల నుంచి వీరన్నపేట వరకు రోడ్డు పనులు నిలిచి పోవడంపై సర్పంచ్ భూపాలచారి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ ఆయన ఫోన్లో కాంట్రాక్టర్తో మాట్లాడారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదే విదంగ ఆర్టిసి, ప్రజా పంపిణీ, అటవిశాఖ, పంచాయితీ రాజ్, తదితర శాఖల నివేదికలు అధికారులు చదివివినిపించారు. విద్యుత్ శాఖ అధికారులు గైరాజర్పై ఎమ్మెల్యే ఫోన్లో మాట్లాడారు. మరోసారి నిర్లక్షం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతకు ముందు వీరన్నపేట ఎంపిటిసి మల్లయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. సమావేశంలో జడ్పీటిసి సభ్యురాలు బంగారు స్వరూప, వైస్ ఎంపిపి అశ్రబేగం, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపిపిని సన్మానించిన ఎమ్మెల్యే

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లెడు చౌదరిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యాదమ్మను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శాలువాతో సన్మాణించారు. జడ్పీటిసి బంగారు స్వరూపను ఎమ్మెల్యే శాలువాతో సన్మాణించారు. అదేవిదంగ మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మహిళ ప్రజా ప్రతినిధులు, మహిళ అధికారులను ఆయన సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం ఉందని అన్నారు. వారి అభివృద్ధి కోసం కృషి చేద్దామని ఆయన పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై లక్షలు వసూలు

**-ఎమ్మెల్యే జోలికోస్తే ఖబడ్దార్**
**-ఇప్పటి వరకు గ్రామంలో కనీసం మోరి కట్టలే**
**-రాజకీయంగా ఎదుర్కోలేక నా పై అసత్య ఆరపణలు**
**-అధికారులు పాలకవర్గం పై చర్యలు తీసుకోవాలి**
**- సర్దానగర్ మార్కెట్ డైరెక్టర్ సోమ మహేష్ యాదవ్**



**మొయినాబాద్ మార్చి 18, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని కాశీంబౌళి గ్రామ ఉప్పసర్పంచ్ నల్ల జైరాంరెడ్డి మరియు పాలకవర్గం ఇష్టానుసారంగా గ్రామ రెవెన్యూల్లో అక్రమంగా వెలుస్తున్న వెంచర్లు, నిర్మాణాల పై అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని, అక్రమంగా పచ్చని పంట పోలాల్లో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేస్తుంటే అందిన కాడికి లక్షల్లో డబ్బులు వసులు చేసి, గ్రామ ఉప సర్పంచ్, పాలకవర్గం పబ్బం గడుపుతున్నారని సర్దానగర్ మార్కెట్ డైరెక్టర్ సోమ మహేష్ యాదవ్ అన్నారు. శనివారం ఆయన మొయినాబాద్ మండలంలోని ఠాగూర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేను ఎమ్మెల్యే అనుచరుడినంటు నేను కబ్జాలు చేస్తున్నానని, నా మిద అబండాలు మోపి, అధికారులకు ఫిర్యాదుచేసారని, ఇది పూర్తిగా అవస్తావమన్నారు. నేను నిజంగా కబ్జాచేస్తే నేను ఏ చర్చకైనా, దేనికైనా సిద్దమన్నారు, నాయొక్క రాజకీయ ఎదుగుదలను చూసి ఒర్వలేక ఇలాంటి అపనిందలు నా పై మోపుతున్నారన్నారు. కాశీంబౌలి ఉప సర్పంచ్ పాలకవర్గం పత్తిత్తులా మాట్లాడుతున్నారని, ఏ లంచాలకు లోంగకపోతే అక్రమ లే అవుట్లు, అక్రమ నిర్మాణాలు ఏలా అంటు ప్రశ్నించారు, కాశీంబౌళి నెస్ట్ వెంచర్లో లక్షల్లో డబ్బులు వసూలుచేశారని అది ప్రజలంతా కోడై కూస్తున్నారని అన్నారు. వారు అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలు చూపిస్తానని దమ్ముంటే ఏ స్థలానికైనా నేను చర్చకు సిద్దమన్నారు. గ్రామ పాలకవర్గం ఏర్పడి నాలుగు సంవత్సరాలు పై బడినా ! కాశీంబౌళి పంచాయితి క్రింద ఉన్న అనుబంద గ్రామమైన నజీబ్నగర్ గ్రామంలో ఒక్క అభివృద్ధి పనిచేయలేదన్నారు. కాశీంబౌలి, నజీబ్నగర్ రెవెన్యూల్లో ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలకు అండగా గ్రామ ఉప్ప సర్పంచ్ జైరాంరెడ్డి, పాలకవర్గం ఉండి లక్షల్లో నగదు వసూలు చేస్తున్నారని అన్నారు, ఒక వేల ఏ మాత్రం డబ్బులు వసూలు చేయకుండా ఇంత పెద్ద ఎత్తున గ్రామ రెవెన్యూల్లో లే అవుట్లు, నిర్మాణాలు ఏలా జరుగుతున్నాయో, జరుగుతున్నప్పుడు వీరంతా ఎక్కడ నిద్రపోయోరో ప్రజలకు చెప్పాలని అన్నారు, నా పై అసత్య ఆరోపనలు చేయడమే కాకుండా ఎమ్మెల్యే పై రాజకీయంగా కుట్రపన్ని ఇష్టం వచ్చినట్లు కూతలు కూస్తున్నారని తెలిపారు, ఎమ్మెల్యే జోలికి వస్తే కబడ్దార్ అంటు హెచ్చరించారు. నేను మాట్లాడిన మాటలకు వాస్తవంగా నిజాలు, వాటి ఆధారాలు కావాలంటే అధికారులు కాశీంబౌలి, నజీబ్నగర్ గ్రామ రెవెన్యూల్లో ఉన్న వెంచర్లను, వాటిల్లో జరిగిన నిర్మాణాలను, పరిశీలన చేయాలన్నారు. నజీబ్నగర్ గ్రామ కంటం భూమిలో ఇష్టానుసారంగా 22 ఫిల్లర్లతో స్థానికుడుకాని వ్యక్తి ఏలా నిర్మాణం చేపట్టాడో వారికే తెలియాలని, సిటిస్క్వయర్ వెంచర్లో ఎలా నిర్మాణాలు జరుగుతున్నాయో చెప్పాలని డిమాండ్ చేశారు, ఇతరుల పై అసత్య ఆరోపనలు చేసే ముందు మీరు ఎంత నిజాయితిగా ఉన్నారో ఒక్కసారి పరిక్షించుకోవాలని సలహా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సోమ మహేష్తోపాటు, బీఆర్ఎస్ మండల యుత్ అధ్యక్షులు పూసల పరమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గోన్నారు.

## కేజిబివిని సందర్శించిన డిఈఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న డిఈఓ సుసింద్రావు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 18,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్పహాడ్లో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను డిఈఓ సుసింద్రావు సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమైయేే విదంగ బోదించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనాన్ని ఇవ్వాలని పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిష్టారెడ్డి, ప్రత్యేక అధికారి రాఘసుధ ఉన్నారు.

## ఆత్మ విశ్వాసంతో విజయం సాధించండి

**-ఐక్యత చైర్మన్ సుంకిని రాఘవేందర్రెడ్డి**



. చైర్మన్ సుంకిరెడ్డిని సన్మానిస్తున్న నిరుద్యోగ యువత

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:**
ఎంచుకున్న లక్ష్యాలను సులువుగా సాధించాలంటే ఆత్మవిశ్వాసం ఎంతగానో దోహదపడుతుందని ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి అన్నారు. మనోధైర్యం, అంకితభావం, క్రమశిక్షణే విజయాలకు పునాదు లాంటివని వాటిని అందిపుచ్చుకున్న వాళ్ళు తప్పకుండా విజయం సాధిస్తారని చెప్పారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని ఐక్యత కార్యాలయం ఆవరణలో నిరుద్యోగులకు ఉచితంగా అందజేస్తున్న శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదలవుతున్న తరుణంలో ఐక్యత ఫౌండేషన్ ఉద్యోగాలకు సన్నదం అవుతున్న నిరుద్యోగులకు ఐక్యత ఫౌండేషన్ ఉచితంగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసింది. శిక్షణ తరగతులకు హాజరయ్యే నిరుద్యోగులకు ఉచితంగా భోజన ఏర్పాట్లు కూడా సమకూర్చింది. దీంతో ఎంతో మంది నిరుద్యోగులు శిక్షణ పొందారు. కాగా శనివారం కార్యాలయ ఆవరణలో శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్రెడ్డి పాల్గొని ఉద్యోగాభ్యర్థులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. అనంతరం శిక్షణ పొందిన అభ్యర్థులు రాఘవేందర్రెడ్డిని ప్రత్యేక జ్ఞాపకలు, శాలువాతో సత్కరించి అభినందించారు.

## గ్రామాభివృద్ధికి తోడ్పడాలి



సమావేశంలో మాట్లాడుతున్న పంచాయితీ కార్యదర్శి కృష్ణయ్య

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 18,(ప్రభాతవార్త):**
గ్రామాభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరు తోడ్పాటునందించాలని పంచాయితీ కార్యదర్శి కృష్ణయ్య అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారించేదుకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాలమురు యాదయ్య, ఉప సర్పంచ్ జంగయ్య, గ్రామస్తులు యాదయ్య, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

## మైనార్టీ వెల్ఫేర్ పథకం లబ్ధిదారుల ఎంపిక

**కొడంగల్,మార్చి 18ప్రభాతవార్త**
మైనార్టీ వెల్ఫేర్ పథకంలో రుణాల నిమిత్తం ధరఖాస్తు చేసుకున్న ముస్లీం లబ్దిదారుల ఎంపిక కార్యక్రమాన్ని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చేపట్టారు.మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్కుమార్రెడ్డి,మెప్మా డీఎంసీ జి.రవికుమార్ల అద్వర్యంలో డిప్ సిస్టం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేశారు.జిల్లా మైనార్టీ వెల్ఫేర్ వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థికంగా వెనుకబడిన వారికి వివిధ వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా ఎదిగేందుకుగాను క్యాటగిరి-1,క్యాటగిరి-2 ప్రకారం ధరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు శనివారం మున్సిపల్ కార్యాలయంలో 8మంది లబ్దిదారులను డిప్ సిస్టం ద్వారా ఎంపిక చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారి భరత్,మెప్మా,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




డిప్ సిస్టం ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తున్న మున్సిపల్ కమిషనర్

## నేడే చేవెళ్ల సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్కు అంతరాయం

**-వినియోగదారులు అధికారులకు సహకరించాలి**
**-చేవెళ్ళ సబ్ డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి వెల్లడి**

**చేవెళ్ళ,మార్చి 18, ప్రభాతవార్త**
ఈ నెల 19వ తేదిన అదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు చేవెళ్ల సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలల్లో విద్యుత్ ఉండదని, ఇందుకు వివియోగదారులు అధికారులకు సహకరించాలని చేవెళ్ళ సబ్ డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి కోరారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల సబ్ స్టేషన్లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్కు అంతారాయం కల్గుతుందన్నారు. విద్యుత్ సబ్స్టేషన్లో పవర్ ట్రాన్స్ఫార్మర్స్కు మరమ్మత్తులు చేస్తున్నందున చేవెళ్ల, కేసారం, మల్కాపూర్, మిస్ ఫుల్ ఇండస్ట్రీయల్ ఫీడర్, ఇబ్రహింపల్లి, దామరిగిద్ద, న్యాలట, రామన్నగూడ, ఖండవాడ, పాల్గుట్ట, మల్లారెడ్డి గూడెం, ఎర్రోని కుంటల,నారాయణదాస్ గూడ,గుండాల, లక్ష్మీగూడ,సాయిరెడ్డిగూడ,జలగూడ, గ్రామాలల్లో విద్యుత్ సరఫరా నలిపివెస్తున్నామని తెలిపారు. వినియోగదారులు విద్యుత్ మరమ్మత్తులను దృష్టిలో ఉంచుకుని అధికారులకు సహకరించాలని కోరారు.

## పేదలకు అండగా ఉంటా : కిషన్రెడ్డి



నూతన గృహాప్రవేశాని ప్రారంభిస్తున్న కిషన్రెడ్డి దంపతులు

**మాడ్గుల,మార్చి18,ప్రభాతవార్త:-**
మండలంలోని నిరుపేదలకు అండగా ఉంటానని ఆమన్గల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్,మాడ్గుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కొల్కులపల్లి ఎంపిటీసీ సభ్యులు భట్టు కిషన్రెడ్డి అన్నారు.మండలంలోని కొల్కులపల్లి గ్రామానికి చెందిన కొమ్ము వెంకటయ్య ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన సర్పంచ్ భట్టు అనురాధకిషన్రెడ్డిలు ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయలు అర్థిక సాయం అందజేశారు.అనంతరం గృహా నిర్మాణం పూర్తి కావడం అనురాధకిషన్రెడ్డి దంపతుల 31వ పెళ్ళి రోజు సందర్భంగా డాక్టర్ మల్లు అనంతరాములు కాలనీ లోని కొమ్ము వెంకటయ్య ఇంటివద్దకు వెళ్లి నూతనగా నిర్మించిన గృహప్రవేశానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభించారు.అనంతరం వారి పెళ్ళిరోజు సందర్భంగా హైదరాబాద్లోని కిర్తన ఫౌండేషన్ అనాధలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం భట్టు అనురాధకిషన్రెడ్డి దంపతులు మాట్లాడుతూ తన జీవితం మొత్తం పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధనయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కెజి శంకర్ మరణం తీరనిలోటు : జడ్పిటిసి జంగారెడ్డి

**కందుకూరు, మార్చి 18, ప్రభాతవార్త:**
నిబద్దతగల నాయకుడు సిపిఐ మండల కార్యదర్శి కెజి శంకర్ అని అతను లేని లోటు తీర్చలేనిదని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాదపడుతు మరణించిన కందుకూరు మండల సిపిఐ కార్యదర్శి కెజి శంకర్ బౌతిక కాయంవద్ద నివాలులు అర్పించి శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... పేదల సమస్యల పట్ల స్పందిస్తు పేదల పెన్నిదిగా నిలిచారన్నారు. అనంతరం అయన కుటుంబాన్ని ఒదార్చి రూ 10,000 వేల రూపాయల అర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ పి అనంద్, నియోజకవర్గం బిఅర్ఎస్ యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ టి కార్తీక్, యువజనవిభాగం యూత్ అద్యక్షులు కె విఘ్ణేశ్వర్రెడ్డి, మండల సోషల్మీడియా కన్వీనర్ బిదీక్షిత్రెడ్డి, నాయకులు రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా సిపిఐ జిల్లా, మండల నాయకులు పాల్గొని కామ్రెడ్ కెజి శంకర్ కు నివాలులు అర్పించారు. పార్టీ పట్ల అయన చూపిన నిబ్బద్దతను కీర్తించారు.

## కంటి వెలుగు అద్దాలు పంపిణీ



పోచారం సంస్కృతి టౌన్షిప్ కాలనీలో కంటి వెలుగు అద్దాలను ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ బి. హరిప్రసాద్రావు.

**ఘట్కేసర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డు సంస్కృతి టౌన్షిప్ కాలనీలో కంటి వెలుగు ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులకు శనివారం ఇంటింటికి తిరిగి కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు కౌన్సిలర్, టౌన్షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్రావు తెలిపారు. గత ఫిబ్రవరి మాసం 21, 22 తేదిల్లో కాలనీలో కంటి వెలుగు క్యాంపు ఏర్పాటు చేసి కంటి సమస్యలున్న వారిని గుర్తించారు. కొందరికి ఆదే సమయంలో కంటి అద్దాలు పంపిణీ చేయగా మరి కొందరికి మంజూరైన అద్దాలను తన వార్డులో ఇంటింటికి తిరిగి పంపిణీ చేస్తున్నట్లు కౌన్సిలర్ తెలిపారు.

**సంస్కృతి టౌన్షిప్లో డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ పనులు ప్రారంభం**

పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్షిప్ కాలనీలో కొన్ని నెలలుగా డ్రైనేజీ వ్యవస్థ అతాలకుతాలం అయ్యినట్లు తెలిపారు. పాడైపోయిన డ్రైనేజీ వ్యవస్థను తిరిగి గాడిలో పేట్టేందుకు కొత్తగా పైపులైన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన చోట పైపులను ఆధునీకరించే పనులను చేపట్టినట్లు కౌన్సిలర్ తెలిపారు. పైపులైన్ శుద్ధి పనులు, మరమ్మత్తు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు కౌన్సిలర్, టౌన్షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. హరిప్రసాద్ పేర్కొన్నారు.

## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపండి

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:**
వార్షిక పరీక్షలు సమీపిస్తున్న వేళ విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపవలసిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై ఉంటుందని ఆమనగల్లు మున్సిపాలిటీ 15వ వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో విద్యార్థులు మరింత రాణించే అవకాశాలు మెండుగా ఉంటాయని ఆయన సూచించారు. ఆమనగల్లు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం పేరేంట్స్ మీటింగ్ జరిగింది. సమావేశానికి కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈసంధర్భంగా వచ్చే నెలలో జరగబోయే పదవతరగతి వార్షిక పరీక్షల గురించి చర్చించారు. పరీక్షలకు విద్యార్థుల సన్నదత, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర గురించి చర్చించారు. లక్ష్మణ్తోపాటు పలువురులు తమ అభి ప్రాయాలను వ్యక్తం చేశారు. కార్య క్రమంలో పాఠశాల హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్

# రైతులకు కన్నీళ్లు మిగిల్చిన వడగళ్లు



పాడైపోయిన టమాట క్యబేజి పంట



**మర్పల్లి మార్చి 18 ప్రభాతవార్త :**
ములిగే నక్కపై తాటికాయ పడ్డట్లు కష్టాల రైతులకు నష్టాలు కష్టాలు కన్నీళ్ళు మిగులుతున్నాయి. పుడమి తల్లిని నమ్ముకొని వానకు తడసి ఎండకు ఎండి కష్టపడి పండించిన పంటకుప్రకృతి వైపరీత్యాలు రైతులను వెంటాడుతునే ఉన్నాయి. గురువారం నాడు మర్పల్లి మండలంలోని కొత్లాపూర్ సిరిపూరం వీర్లపల్లి పంచలింగాల్ గ్రామాలో అకాల వడగండ్ల వాన కురువడంతో చేతికి అందివస్తున్న పంటలు పూర్తిగా నష్టపోయి రైతులకు కన్నీళ్ళు మిగిలించాయి. మొక్కజోన్న జోన్న టమాట క్యాబేజి మిర్చి ఉల్లిగడ్డ పంటలు వందశాతం నష్టపోయాయి. మామిడి బొపాయి కాయలు రాలిపోయాయి. వడగండ్లకు చెట్ల ఆకులు సైతం రాలిపోయాయి .చింతచెట్లకు తెంపని చింతపండు రాలి పోయింది. మర్పల్లి మోమిన్‌పేట్ మండలాల్లో సుమారు 2000ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు శుక్రవారం రాత్రి బారి వర్షం కురువగా శనివారం నాడు మండలలోమరోమారు వడగళ్ళ వానకురి చింది వందశాతం పంట నష్ట పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బోడుప్పల్‌లో ఆమరణ దీక్షకు దిగిన బిజెపి, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు



వక్ఫ్‌బోర్డు బాధితుల తరపున ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు

**బోడుప్పల్, మార్చి 18 (ప్రభాతవార్త):**
బోడుప్పల్‌లో వక్ఫ్‌బోర్డు బాధితుల తరపున బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. బిజెపి బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, 14వ డివిజన్ కార్పోరేటర్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, 15వ డివిజన్ కాంగ్రెస్ కార్పోరేటర్ కొత్త దుర్గమ్మ శనివారం ఉదయం మున్సిపల్ కార్పోరేషన్ కార్యాలయం ఎదురుగా ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. బిజెపి రాష్ట్ర నాయకుడు కొంపల్లి మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి రాసాల నర్సింగరావు, కాంగ్రెస్ బి బ్లాక్ కార్యదర్శి కొత్త కిషోర్‌గౌడ్, స్థానిక నాయకులు మధుసూదన్‌రెడ్డి, పోగుల వీరారెడ్డి, దేవరకొండ వెంకటాచారి, ఏర్పుల మహేష్, వెంకటేష్ తదితరులు దీక్షలో కూర్చునే వారికి పూల మాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు బాధితుల జెఎసి కన్వీనర్ మాట్లాడుతూ సుమారు 6వేల మంది ప్లాట్, ఇళ్ల యజమానుల తరపున గత 20 రోజులుగా బోడుప్పల్‌లోని గాంధీ విగ్రహం సాక్షిగా రిలే నిరాహార దీక్షలు చేపట్టినా ప్రభుత్వం నుండి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 20, 30 సంవతన్సరాల క్రితం నుండి స్థానిక సంస్థల నుండి ఇళ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకొని నిర్మించుకున్న ఇళ్లకు, ప్లాట్లకు మూడు సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో 6వేల కుటుంబాల వారు రోడ్డున పడ్డారని అన్నారు. లక్షలాది రూపాయలతో కొనుగోలు చేసిన ఇళ్లను అవసరానికి అమ్ముకోలేనిపరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితోపాటు ఘట్‌కేసర్ మధురానగర్‌లోని వక్ఫ్‌బోర్డు బాధితులు బోడుప్పల్ వక్ఫ్‌బోర్డు బాధితులకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది వక్ఫ్‌బోర్డు బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గోవిందరాజుల స్వామి కల్యాణం



హోమంలో పాల్గొన్న శ్రీనివాస్ యాదవ్ దంపతులు,తదితరులు

**తలకొండపల్లి మార్చి18,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో శ్రీ అనంతపద్మనాభ స్వామి రూపంలో వెలసిన శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయంలో పండితులు యాదగిరి నరసింహాయ్య శాస్త్రి స్థానిక సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ,చౌదరిపల్లి గ్రామ వాస్తవ్యులు శేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి దంపతులచే యజ్ఞ హోమం,స్వామివారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి చూడడానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ..గ్రామంలో నిర్వహించే దైవ కార్యలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు అయ్యప్ప రెడ్డి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మూర్తి, జడ్పి కో ఆప్షన్ సభ్యుడు మూజీబుర్ రహమాన్,ఎంపిటిసి అంబాజీ ,వార్డు సభ్యుడు యాదయ్య,శ్రీను,శ్రీరామ్ ,విజయ్ కుమార్,చౌదర్‌పల్లి గ్రామ శ్రీనివాస్ రెడ్డి,అర్చన దంపతులు,నాయకులు నరేందర్ గౌడ్,విజయ్ రెడ్డి,విష్ణువర్ధన్ ,పొద్దుటూరి రాజు గుప్తా,బుచ్చయ్య,శంకరయ్య గౌడ్,గోపాల కృష్ణ,అశోక్,కృష్ణయ్య,రవి,వెంకట్ రెడ్డి,గోవర్ధన్ ,చెన్నయ్య ,గిరి,శేఖర్,సత్యం,రాజు,శ్రీశైలం,లింగం,విజయ్,నర్సింహ,బలరాజ్,తిరుపతయ్య,ప్రజాప్రతినిధులు,భక్తులు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలి

**- ప్రైవేట్ ఉద్యోగుల జేపీసీ జిల్లా అధ్యక్షులు అరవింద్**

**తాండూరు, మార్చి 18, ప్రభాతవార్త:** మున్సిపల్ కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని ప్రైవేట్ ఉద్యోగుల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్‌కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని చోట్ల కార్మికులకు ప్రభుత్వం పెంచిన వేతనాలను అమలు చేస్తుంటే తాండూరు మున్సిపల్ కార్యాలయంలో మాత్రం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. రెండేళ్లుగా కార్మికులకు పెంచి వేతనాలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసరాల ధరలు, చాలి చాలని వేతనాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అధికారులు, పాలకులు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. వెంటనే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కార్మికులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన చేపడుతామని అన్నారు.

## చేగూరులో సరోత్తం రెడ్డి ఇంట్లో చోరీ

**- విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు ఆపహారణ**

**నందిగామ మార్చి18,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చేగూరు గ్రామ శివారులో కణ్హా శాంతివనం పక్కన ఉన్న ప్రముఖ సంఘ సేవకుడు,రియల్ ఎస్టేట్ వ్యాపారి చెరుకు సరోత్తం రెడ్డి ఇంట్లో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి విలువైన ఎలక్ట్రానిక్ వస్తు సామాగ్రిని ఆపహరించుక వెళ్లినట్లు గ్రామస్థులు తెలిపారు.ఇంటి రెండవ అంతస్తులో కణ్హా శాంతివనంలో విధులు నిర్వహించే సివిల్ ఇంజనీర్,మరో ఇద్దరు తమ గదులకు తాళాలు వేసి వెళ్లినట్లు చెప్పారు.ఒక గది తాళాలు పగలగొట్టి అందులో ఉన్న 43 ఇంచ్‌ల ఎల్ఈడి టివి,ఎలక్ట్రానిక్ వస్తువులు వస్తుసామాగ్రి ఎత్తుకెళ్లారు.డబ్బుల వ్యవహారంలో తలెత్తిన వివాదం కారణంగా గత 13 రోజుల నుండి చెరుకు సరోత్తం రెడ్డి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. శుక్రవారం రాత్రి తన తల్లీ చనిపోయారు.ఎప్పుడు జన సంచారంతో ఉండే కణ్హాశాంతి వనం పరిసరాల్లో దొంగతనం జరగడంతో పలు అనుమానాలు రేకేత్తుతున్నాయి.ఈ సంఘటన విషయమై సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యను అడగగా తనకెల్లాంటి ఫిర్యాదు అందలేదని చెప్పారు.

## ప్రతి రోజు పిల్లలను బడికి పంపించండి

**- డీఈఓ సుశీంద్రరావు**

**కొందుర్గు, మార్చి 18, (ప్రభాతవార్త) :**
తమ పిల్లలను ప్రతి రోజు బడికి పంపించాలని అలాగే ఇంటి దగ్గర వారిని కనీసం గంట సమయం చదివించాలని, చదువులో ఏ మాత్రం తడబడినట్లు కనిపించిన ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలని అప్పుడే విద్యార్థులు రాణిస్తారని జిల్లా విద్యాధికారి సుశీంద్రరావు విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. శనివారం మండల కేంద్రంలోని దళిత వాడలో ఉన్న ఉన్నత పాఠశాలలో జరుగుతున్న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమీక్షా సమావేశానికి ఆయన ఎంఈఓ కిష్టారెడ్డితో కలిసి ఆకస్మికంగా పాల్గొన్నారు. సమావేశంలో తల్లిదండ్రుల హాజరు వారి భాగస్వ్యాం చూసి డీఈఓ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కారనక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ ఆంజనేయులు, హెచ్ఎం శ్రీదేవి, ప్రేమ్‌సాగర్, విద్యాకమిటీల చైర్మన్లు శ్రీదేవి, పరిమళారాణి, ఉపాధ్యాయ బృందం రాజు, అనురాధ, వెంకటయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఈఓ సుశీంద్రరావు

# రుణాలు సకాలంలో చెల్లించాలి

**- మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి**

**కోట్‌పల్లి, మార్చి 18 ప్రభాతవార్త :**
రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే ఇతర బ్యాంకుల మాదిరిగానే వడ్డీ తిరిగి వస్తుందని బంట్వారం మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి అన్నారు. శనివారం నాడు మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ముందుగా సమావేశంలో భాగంగా గత ఆరు మాసలుగా జరిగిన లావాదేవిలు తదితర అంశాలను సమావేశంలో ఎజెండాను సీఈఓ బ్రహ్మం చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ రాంచెంద్రరెడ్డి మాట్లాడుతూ. రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయం సర్వసభ్య సమావేశం అనేది రైతుల కోసం ఏర్పాడిందన్నారు. సంఘం పట్ల రైతులు చాలా అపోహలతో ఉన్నారని రైతులు సకాలంలో తీసుకున్న రుణాలు చెల్లిస్తే ఇతర బ్యాంకుల మాదిరిగానే వడ్డీ తిరిగి వస్తుందన్నారు. అ విషయం తెలియకపోవడంతో ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్ట పోవడం జరుగుతుందన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ. రుణాల మంజురులో ఎక్కువ అలస్యం కావడంతో పాటు మండల కేంద్రానికి గోదమును మంజురైన ఇప్పటి వరకు దాని ప్రస్తావన సమావేశంలో జరిగినప్పుడు మాత్రమే గుర్తు చేయడం జరుగుతుందన్నారు. ఇది పునరావృతం కాకుండా రైతులకు సకాలంలో లోన్ వచ్చేలా చూస్తామన్నారు. మండల కేంద్రంలో వీలైనంత త్వరగా నిర్మించి రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేసేందుకు తమ సహకారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో మండల సహకార వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాములుయాదవ్, రైతుబంధు అధ్యక్షులు ఖాజా పాష,డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి,మధుసుధన్‌రెడ్డి,లక్ష్మి,రత్నమ్మ, సేవ్యానాయక్, లక్ష్మయ్య,బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,నర్సింహారెడ్డి, బల్వంత్‌రెడ్డి, పెంటయ్య,చందుపాష,బ్యాంకు అసిస్టెంట్ శ్రీనివాస్,నర్సిములు, నరేంద్ర, నరేష్, విశ్వనందం,నర్సిములు, తదితరులు పాల్గొన్నారు.



బంట్వారం మండల కేంద్రంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి

## దామగుండంలో అంగరంగ వైభవంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం



దామగుండంలో జరిగిన శ్రీ పార్వతీ రామలింగేశ్వరస్వామి వారి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

**పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త ;**
పూడూరు మండల కేంద్రం సమీనంలో వెలసిన దామగుండం శ్రీ రామలింగేశ్వరాలయంలో పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది.దామగుండం రామలింగేశ్వర బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి వేధపండితుల మంత్రోత్సరణలు,భాజా భజంత్రీల మధ్య పార్వతీ రామలింగేశ్వరుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు రంగారెడ్డి,వికారాబాద్,మహబూబ్ నగర్ జిల్లాలలోని గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ స్వామివారి ఊరేగింపులో భాగంగా రథోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈసందర్భంగా భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు తండోప తండాలుగా చేరుకున్నారు.గ్రామస్తులు అడుగడుగునా కొబ్బరికాయలు,గుమ్మడి కాయలు కొడుతూ,దండకాలు వేస్తూ స్వామి వారికి స్వాగతం పలుకుతూ గ్రామంలోని వీధులన్ని కలియతిప్పారు.రాత్రి సమయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భజన మండలీలు పాల్గొని శ్రీరాకంచెర్ల వెంకట దాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.శనివారం ఉదయం బిల్వాపుష్పార్చన,రాత్రి దోపోత్సవము కార్యక్రమాలు జరిగాయి.దీంతో ఆలయం ఆవరణం అంతా శివనామ స్మరణతో మార్మోగింది.ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అత్తెల్లి చెంద్రశేఖర్,సర్పంచ్ నవ్యా నర్సింహ్మారెడ్డి,ఎంపిపి మల్లేశం, జడ్పిటిసి మేఘమాల,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్దీన్,రాకంచెర్ల దేవస్థానం చైర్మన్ జాజుల నర్సింహ్మా,ఉప సర్పంచ్ రాజేందర్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,నాయకలు హరీశ్వర్‌రెడ్డి,అనంతరాములు తదితరులు స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఆదివారం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము,సహస్ర పుష్పార్చన, సోమవారం ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకము,10;30 నిమిషాలకు చక్ర తీర్థము కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఇట్టి కార్యక్రమాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

# మంతన్‌గౌరెల్లి ప్రకృతి విపత్తు తక్షణ సాయం అందేనా?

**-పైలెట్ పథకం ద్వారా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి**

**యాచారం, మార్చి 18 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మంతన్‌గౌరెల్లి గ్రామంలో ఆకస్మికంగా గతంలో ఎన్నడూ లేని విధంగా కురిసిన అకాల వర్షాలకు చెల్లా చెదురైన జీవితాలను ఆదుకునే నాధుడే కరువయ్యారు. అన్ని పార్టీల నాయకులు ఎంతో మంది భారీ ఎత్తున వచ్చి ఇల్లు ఇల్లు తిరిగి తమ తమ రాజకీయ పబ్బం గడుపుకున్నారే తప్ప అందులో నిస్వార్థంతో సొంత నిధులతో కనీసం ఎవరికీ సాయం చేయాలనే ఆలోచన రాకపోవడం, ఎటువంటి సహాయ సహకారాలు అందించకపోవడం దురదృష్టకరమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వడగండ్ల వర్షానికి రేకుల ఇండ్ల పైకప్పు అక్కడక్కడ పగిలిపోవడంతో శుక్రవారం కురిసిన వర్షానికి వారికి ఇంకా తీరని కష్టంగా మారింది. డబ్బున్న వారు కొందరు తక్షణమే వారి ఇంటి పైకప్పుపైన కవర్లు కప్పుకున్నారు. ఎంతో మంది మహానుభావులు వచ్చినా కూడా వారికి తక్షణమే ఇంటి పైకప్పు కవర్లు పంచలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవిన్యూ అధికారులు కూడా తక్షణమే భాదితులకు బియ్యం అందిస్తామని ప్రకటించి నేటికీ పంపిణీ చేయలేదని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురవడంతో ఇళ్లల్లో రాళ్లు పడిపోవడంతో ఆహార పదార్థాలన్నీ పాడైపోయాయని, ఇట్టి పరిస్థితుల్లో అధికారులు, ప్రభుత్వం ప్రాథమిక సహాయం అందించాల్సి ఉండగా అందుకు భిన్నంగా ఎవరూ తమను పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. పరిహారం వచ్చేదెన్నడో చచ్చేదెన్నడో అన్న చందంగా ప్రస్తుత పరిస్థితి నెలకొందని భాదితులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది నాయకులు తమ స్వంత నిధులతో కవర్లు, ప్రాథమిక అవసరాలు అందించడానికి సిద్ధంగా ఉన్నా ప్రోటోకాల్ అడ్డు వస్తుందని వారు నిస్సహాయ స్థితిలో ఉండిపోయారని చెప్పుకుంటున్నారు. గ్రామాన్ని పైలెట్ పథకం ద్వారా తీసుకుని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకం కింద తక్షణమే సాయం చేయాలని పలువురు కోరుతున్నారు.



వడగండ్ల దెబ్బకు గాయపడిన భాదితులు

## కొత్తకుంటతండాలో ఎన్ఆర్ఈజిఎస్ పనులు

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం కొత్తకుంటతండాలో శనివారం ఎన్ఆర్ఈజిఎస్ పనులు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ పనులను ప్రారంభించగా 36 మంది కూలీలు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన కేతావత్ తావుర్య వ్యవసాయ పొలంలో ఉన్న ఎత్తు ఫలాలను చదును చేసి సాగుకు అనుకూలంగా తీర్చిదిద్దడానికి కూలీలు శ్రమించారు. కాగా ఈసంధర్భంగా సర్పంచ్ కేతావత్ శోభచందునాయక్ మాట్లాడుతూ ఎన్ఆర్ఈజిఎస్‌తో లభిస్తున్న పనులను అర్హులైన కూలీలు సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. పనులు జరుగుతున్న ప్రాంతంలో కూలీలకు కావలసిన వసతులు కల్పించాలని, వేసవి నేపథ్యంలో ఎండ తీవ్రత, వడదెబ్బకు గురికాకుండా కూలీలు పలు జాగ్రత్తలు పాటించాలని, శుద్ధి జలాలు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని కోరారు. కార్యక్రమంలో మేట్ లాలునాయక్, పంచాయతీ సెక్రటరీ శ్రీను, బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపిటీసీ చందునాయక్ ఉన్నారు.



కూలీకి తట్ట ఎత్తి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కేతావత్ శోభచందు నాయక్

## పూడూరు మండలంలో కురిసిన మోస్తరు వర్షం

**పూడూరు, మార్చి 18, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది.తుపాను ప్రభావంతో గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం పడింది.దీంతో రోడ్లకు ఇరువైపుల ఉన్న గుంతలతోపాటు అక్కడక్కడ పంట పొలాలు నీటి కుంటలుగా తలపిస్తున్నాయి.వచ్చే మూడు,నాల్గు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు ఉన్నట్లు వాతారణశాఖ వెల్లడించడంతో వీదురు గాలులు,వడగళ్లతో కూడిన వార్షాలు కురుస్తే పంటలు దెబ్బతింటాయేమోనని పలువురు మామిడి, కూరగాయల పంటలు సాగుచేసే రైతులు ఆందోళన చెందుతున్నారు. శనివారం కూడా ఆకాశం మేఘావృతమై ఉంది.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత

**కొడంగల్ రూరల్, మార్చి 18 (ప్రభాతవార్త) ః**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన నీటూర్ మొగులప్ప రెండో కుమారుడు పాపయ్య ప్రమాదవశాత్తు శుక్రవారం రాత్రి కింద పడటంతో తలకు గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి అంత్యక్రియల కోసం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో గాంధీనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## యాచారంలో తిరుమలేషుని కల్యాణ మహోత్సవం



యాచారం తిరుమలేశుని గుట్టపై వెంకటేశ్వరుని కళ్యాణం

**యాచారం, మార్చి 18 ప్రభాతవార్త**
మండల కేంద్రమైయ యాచారం తిరుమలేషుని గుట్టపై శనివారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారోజు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో వైభవంగా పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ్చ భాష హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. స్వామి వారి సన్నిధిలో భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. సాయంత్రం స్వామి వారి ఊరేగింపు నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు.

## పోచారం మున్సిపల్‌లో ఆస్తిపన్ను వసూళ్లకు స్పెషల్ డ్రైవ్ : కమిషనర్



పోచారం మున్సిపల్ పరిధిలోని యాంనంపేట్‌లో ఆస్తిపన్ను వసూలు కొరకు హాస్టల్ యాజమానితో మాట్లాడుతున్న కమిషనర్ అర్ర సురేశ్ తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపాల్టిలో ఆస్తిపన్ను వసూలు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతున్నట్లు కమిషనర్ అర్ర సురేశ్ తెలిపారు. ఆస్తిపన్ను స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఒక్కరోజే 7 లక్షల ఒక వెయ్యి 566 రూపాయలు వసూలైనట్లు కమిషనర్ తెలిపారు. ఆస్తిపన్ను వసూలు గడువు ఈ నెలాఖరు ఉందని అంతలోపే మున్సిపల్ నిర్దేశించుకున్న లక్ష్యసాధనకు సిబ్బంది అంతా కలిసికట్టుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆస్తిపన్ను వసూళ్ల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో తనతో పాటు మేనేజర్ నర్సింహులుతో కలిసి పర్యటించినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని కంపెనీలు, హోటళ్లు, రెస్టారెంట్లు, హాస్టల్ యాజమానులతో పాటు కమర్షియల్ భవంతుల నుండి వందకు వందశాతం ఆస్తిపన్ను వసూలుకు ముమ్మరయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధి కొరకు గృహ యాజమానులు, వ్యాపారస్తులు మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## మైనింగ్ పనులను అడ్డుకోండి



చైర్మన్ రాంపాల్‌నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న సాకిబండతండా యువకులు

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండతండా నెమలి గుట్టలో జరుగుతున్న మైనింగ్ పనులను వెంటనే నిలిపివేయాలని ఆగ్రామానికి చెందిన యువకులు స్థానిక మున్సిపాలిటీకి ఫిర్యాదు చేశారు. సమీప గ్రామాల ప్రజలు, పంట పొలాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మైనింగ్ కార్యకలాపాల అనుమతులను రద్దు చేయాలని వారు రాతపూర్వకంగా కోరారు. శనివారం సాకిబండతండాకు చెందిన పలువురు యువకులు ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్‌ను ఆయన ఛాంబర్‌లో కలుసుకుని మైనింగ్‌పై అభ్యంతరం వ్యక్తం చేస్తూ వినతిపత్రం అందజేశారు. నెమల గుట్టతండాలో జరుగుతున్న మైనింగ్ ఏర్పాటుకు అక్రమంగా తప్పుడు సమాచారం తయారు చేసి అనుమతులు ఇచ్చారని వారు అన్నారు. మైనింగ్‌కు కూత వేటు దూరంలోనే నివాస గృహాలు గల ముర్తూజపల్లి గ్రామం ఉందని, చుట్టూ పంట పొలాలు ఉన్నాయని, వీటిని చాలా దూరం చూపుతూ దొడ్డి దారిలో ఎన్ఓసి పత్రాలు తయారు చేసి అక్రమంగా అనుమతులు ఇచ్చారని ఫిర్యాదు చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఇబ్బం దిగా మారిన మైనింగ్‌ను రద్దు చేయాలని కోరారు. కార్య క్రమంలో రవిరా థోడ్, రమేశ్, వినోద్, దేవేందర్, గోపాల్, శివరాం, రాజేందర్, మహేశ్ పాల్గొన్నారు..

## కన్నులపండువగా శ్రీమంతం

**ఆమనగల్లు, మార్చి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం పలువురు గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాలు జరిపారు. పట్టణంలోని 15వ వార్డులోని ఉదయ్‌నగర్ కాలనీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్య క్రమం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈమేరకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పార్వతి, కార్యకర్త బి. లక్ష్మి, జె. లక్ష్మిల ఆధ్వర్యంలో కాలనీ మహిళల సమక్షంలో పలువురు స్త్రీలకు కన్నుల పండువగా శ్రీమంతాలు సంప్రదాయంగా నిర్వహించారు.